ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆదిలాబాద్ లో ఈ ఏడాది లోపు విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

2. క్వాంటం టెక్నాలజీ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా దేశంలోనే తొలిసారిగా లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించామ ని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

3. దేశ విద్యుత్ వాహన మార్కెట్ వృద్ధి 2030 నాటికి 20 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.

4. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 2026 సంవత్సరానికి గాను ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ కౌన్సిల్ ఛైర్మన్ పదవిని ఈరోజు చేపట్టారు.

**రేవంత్‌రెడ్డి - ఆదిలాబాద్**

ఏడాది తిరిగే లోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్ పర్యటనలో ముఖ్యమంత్రి 260 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చే శారు. అనంతరం ఏర్పాటు చేసిన

బహిరంగ సభలో మాట్లాడుతూ... ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించామని, పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8 , 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తామని ప్రకటించారు.

**BYTE ... REVANTH REDDY**

ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి , జూపల్లి కృష్ణారావు , తదితరులు పాల్గొన్నారు.

**GS/PTC, NRML**

**శ్రీధర్ బాబు**

హైదరాబాద్ ను "క్వాంటం సిటీ"గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. "క్వాంటం టెక్నాలజీ"లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"ని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో "నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం , తెలంగాణ క్వాంటం స్ట్రాటజీ"ని ఈరోజు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ లలో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

జీఎస్

**GHMC – KARNAR**

ఔటర్ రింగ్ రోడ్డు  పరిధిలో ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థల రికార్డులు స్వాధీనం చేసుకునే బాధ్యతలను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు అప్పగిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు జిల్లాల పరిధిలోని పట్టణ స్థానిక సంస్థలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన  నేపథ్యంలో మినిట్స్ పుస్తకాలు స్వాధీనం చేసుకోవడం, వాటి ఖాతాలలో ఉన్న డబ్బును జీహెచ్ఎంసీ జనరల్ ఫండ్ ఖాతాకు బదిలీ చేయడం, పట్టణ స్థానిక సంస్థల పేరు తెలుపుతూ ఉన్న బోర్డులను తొలగించి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అని రాయించాలని కొత్తగా బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ కమిషనర్లను కమిషనర్ ఆదేశించారు.

GS

**NHRC:**

హైదరాబాద్ శివారులోని ఓ కాలనీలో 8 ఏళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చే సిన ఘటనను రాష్ట్ర మానవ హక్కుల  కమిషన్ సుమోటగా స్వీకరించింది . ఈనెల 29 లోపు నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ ల ను ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశాల అమలు పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరింది.

GS

**సైబరాబాద్ పోలీసు వెబ్‌సైట్:**

సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని ఇన్‌ఛార్జ్ సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. గత నెల 15 నుంచి వెబ్ సైట్ మెయింటెనెన్స్ , అప్‌గ్రేడ్ పనుల కారణంగా తాత్కాలికంగా అందుబాటులో లేదన్నారు. అత్యవసర సాంకేతిక నిర్వహణ, భద్రతను పెంచేందుకు చేపట్టిన పనుల కారణంగానే వెబ్ సైట్ డౌన్  అయిందని వివరించారు. ప్రస్తుతానికి www.cyberabadpolice.gov.in పోలీస్ వెబ్ సైట్ పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు.

**---MSL**

**బాల్య వివాహ ముక్త్ భారత్**

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా "బాల్య వివాహ ముక్త్ భారత్ – 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని " నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్ తెలిపారు. ఈరోజు దీనికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి దేవాలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా స్థలాల వద్ద అవగాహన బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ బోర్డుల ద్వారా బాల్య వివాహాల నిషేధ చట్టం , ఫిర్యాదు చేసే విధానం , శిక్షల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**గడ్కరీ**

దేశ విద్యుత్ వాహన మార్కెట్ వృద్ధి 2030 నాటికి 20 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానమిస్తూ , విద్యుత్ వాహనాల పరిశ్రమ వచ్చే ఐదు సంవత్సరాలలో ఐదు కోట్ల ఉద్యోగాలను సృష్టించగల సామర్థ్యాన్ని కలిగి ఉం దని అన్నారు. ప్రస్తుతం దేశంలో 57 లక్షల విద్యుత్ వాహనాలు రిజిస్టర్ అయ్యాయని మంత్రి తెలియజేశారు. విద్యుత్ వాహనాల అమ్మకాలు 20 శాతానికి పైగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్ అమ్మకాలు 4.2 శాతం పెరిగాయని గడ్కరీ అన్నారు.

ఎన్‌ఎస్డీ

**CEC:**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 2026 సంవత్సరానికి ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ కౌన్సిల్ ఛైర్మన్ పదవిని చేపట్టారు. స్వీడన్ లోని స్టాక్ హోం లో జ్ఞానేష్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించినట్లు అధికారిక ప్రకటన తెలియజేసింది. ఈ కౌన్సిల్ లో భారత్ సహా 14 వ్యవస్థాపక సభ్య దేశాలు ఉన్నాయి.

ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ... మన దేశ ప్రజాస్వామ్య స్థాయిని హైలైట్ చేశారు. దేశంలో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 900 మిలియన్లకు పైగా ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి పార్లమెంట్ కు 18 సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్ర శాసనసభలకు 4 వందల కంటే ఎక్కువ ఎన్నికలు నిర్వహించినట్లు వివరించారు.

**BYTE … CEC**

**MSL/NSD**

**నిలిచి పోయిన ఎన్నికలు**

నల్గొండ జిల్లా  పేరూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిలిచిపోయాయి. గ్రామ సర్పంచ్ పదవి ఎస్టీ మహిళ తోపాటు  8 వార్డులలో 4 వార్డులను ఎస్టీలకు రిజర్వ్. చేసారు.  అయితే గ్రామంలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేకపోవడంతో అక్కడ ఎస్టీ స్థానాలతో పాటు మిగిలిన 4 వార్డులకు కూడా నామినేషన్లు దాఖలు కాలేదు.. దీంతో అక్కడ ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది.

పిటిసి, నల్గొండ

తనిఖీలు

అధిక లోడుతో పాటు , పన్ను చెల్లించకుండా ప్రయాణిస్తున్న వాహనాల పైన వరంగల్ , హన్మకొండ జిల్లాల వ్యాప్తంగా విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.  వరంగల్ ,  హన్మకొండ  జిల్లాలలో ఈరోజు తనిఖీలు నిర్వహించిన అధికారులు.. 32 వాహనాలకు ఆరు లక్షల రూపాయలకు పైగా జరిమానాలను విధించారు.

పిటిసి, వరంగల్

**కరీంనగర్**

వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తామని , ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గంగాధర మండలం , గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చి చదువు చెప్పించామని అన్నారు.

పిటిసి, కరీంనగర్

**వాతావరణం**

నిన్న ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి తీరాల సమీపంలో కేంద్రీకృతమై ఉన్న తీవ్ర అల్పపీడనం ఈరోజు ఉదయానికి పూర్తిగా బలహీన పడిందని వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల వరకు వాతావరణం పొడిగా ఉంటుందని వెల్లడించింది.

పీఎన్

చలి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. మూడు రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేకువజామున పొగమంచు , చలితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని రుద్రంగి మండలం కేంద్రంతో పాటు మానాల , బోయినపల్లి, వట్టెం లలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. రాత్రి వేళలో చలిమంటలు వేసు కుంటూ ఉపశమనం పొందుతున్నారు. తగ్గిన ఉష్ణోగ్రతలు వ్యవసాయ పనులపై ప్రతికూలత చూపుతు న్నాయి.

పిటిసి, సిరిసిల్ల

నేవీ డే

ఈరోజు భారత నౌకాదళ దినోత్సవం జరుపుకుంటున్నారు. దేశానికి నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను ఈరోజు గుర్తుచేసుకుంటారు. 1971లో ఈ రోజున ఆపరేషన్ ట్రైడెంట్

లో భాగంగా భారత నావికాదళం PNS ఖైబర్‌తో సహా నాలుగుపాకిస్తానీ నౌకలను ముంచివేసిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం నౌకా దళ దినోత్సవాన్ని కేరళలోని తిరువనంతపురంలోని శంగుముఖం బీచ్‌లో ఆపరేషనల్ డెమోన్‌స్ట్రేషన్‌తో జరుపుకుంటున్నారు.

ఎన్ఎస్డీ